

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 11 | ఆగస్టు | 2025 | పేజీలు : 16






# దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా సాగునీరును అందిస్తాం

ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన ప్రాజెక్టు దేవాదుల

దేవాదుల ప్రాజెక్ట్ తో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలకు సాగునీరు అందిస్తాం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

ములుగు సూర్య ప్రతినిధి/ కన్నాయిగూడెం ఆగస్టు 10 (మేజర్ న్యూస్).....

దేవాదుల ప్రాజెక్ట్ ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన ప్రాజెక్ట్ అని, ప్రాజెక్ట్ పరిధిలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఆయకట్టుకు సాగునీరును అందిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్ట్ ప్రాంగణంలో జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై దేవాదుల ప్రాజెక్ట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్17 నియోజకవర్గాల పరిధిలో ఆయకట్టు



త్వరితగతిన పూర్తి చేయాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. 67 కోట్ల తో భూసేకరణ చేపట్టనున్నామని తెలిపారు. దశల వారిగా నిధులను విడుదల చేస్తామన్నారు. 71 మీటర్ల తో 17 నియోజకవర్గాలకు సాగునీరందిస్తామని అన్నారు. ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి, పెండింగ్ బిల్లులు కలిపి మొత్తం వంద కోట్ల రూపాయలు ఉన్నాయని, విడతలవారీగా విడుదల చేస్తామని, ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులు మిగతా 2లో..



## కోల్ బెల్ట్ లో భారీ చోరీ

భూపాలపల్లి లక్ష్మీ నగర్ లో పది ఇళ్లలో దోపిడి

రాఖీ పండుగకు స్వగ్రామాలకు వెళ్లిన కుటుంబాలు

తాళాలు వేసి ఉన్న ఇండ్ల నే టార్గెట్ చేసిన దొంగలు

5 లో

గణపురం హనుమాన్ దేవాలయం సమీపంలో

## రోడ్డు ప్రమాదం

కోటకాల్వ మూలమలుపు వద్ద అదుపు తప్పిన పల్సర్ బైక్

ఏసీ టెక్నీషియన్ గా పనిచేస్తున్న యువకుడి

మృతి మరొకరి పరిస్థితి విషమం

2 లో






# దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా సాగునీరును అందిస్తాం

మొదటి పేజీ తరువాయి..

వెంటనే పంపాలని అధికారులను సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ఏడాదిలో రెండు సీజన్లకు సాగు నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా అందించాలని.. అందుకు తగినవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా నిర్మాణం చేపట్టినా.. మరింత పెరిగి ప్రస్తుతం ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోందని, సాగు నీటి ఆయకట్టు ఇంకా పెరిగే అవకాశం ఉందనీ అన్నారు. ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి.. అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని..త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పెరిగిన ఆయకట్టుకు కూడా నీరు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గతంలో ఇక్కడ 38 టీఎంసీల స్సామర్థ్యం ఉండగా ఇప్పుడు 78 నుంచి 80 టీఎంసీల అవసరం అవుతుందని, ఇరిగేషన్ మంత్రి ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఛత్తిస్ గడ్ ప్రభుత్వ సాగునీటి పారుదల శాఖ మంత్రి కశ్యప్ తో చర్చలు జరుపుతున్నామని, ఛత్తీస్ గడ్ పరిధిలోని ముంపు ప్రాంతాలకు పరిహారం చెల్లించేందుకు మాట్లాడినట్లు పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ పరిధిలో ఇంకా భూసేకరణ పూర్తికాని చోట్లా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని సాగునీటి



పారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. భూసేకరణ పూర్తయిన చోట్లా పరిహారం చెల్లింపులు చేసేందుకు, భూసేకరణ పనులు మొదలు పెట్టేందుకు నిధులు విడుదల చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సమీక్షా సమావేశంలో చర్చించిన అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు చిత్త శుద్దితో , నిజాయితీ తో పూర్తి సమర్ధత తో పని చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో మంత్రి మంత్రి సీతక్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ పై ఇక్కడ సమీక్ష నిర్వహించడం రెండోసారి అని అన్నారు. పక్కనే గోదావరి ఉన్నా కన్నాయిగూడెం ప్రాంతం లో సాగునీరు అందడం లేదన్నారు. దేవాదుల ద్వారా రామప్ప చెరువు నిండితే ములుగు లోని పలు ప్రాంతాలు ముంపునకు గురవుతాయాన్నారు. తుపాకులగూడెం బ్యారేజ్ దేవాదుల బ్యారేజ్ నిర్మాణం కొరకు భూమి కోల్పోయిన రైతులకు మానవీయ కోణంలో ఆలోచించి తగినంత నష్టపరిహారం అందించాలన్నారు. మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరు నాగారంలలో కెనాల్స్ పై ఏర్పాటు చేసిన లిస్టులో సరిగా పనిచేయక తాగునీరు అందడం లేదన్నారు. పాకల ద్వారా నర్సంపేటకు నీరందిస్తూ కొత్తగూడెం కూడా సాగునీరు అందించేలా ప్రణాళిక చేయాలని కోరారు. పేదరికాన్ని తగ్గించడానికి సాగునీరు పెంచడమే పదమ కర్తవ్యమని అన్నారు. ములుగు జిల్లా కు సంపూర్ణంగా సాగునీరు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే సీతక్క చెప్పిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమీక్షా సమావేశం లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక, శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వారి వారి నియోజకవర్గాల పరిధిలో ఆయకట్టు విస్తీర్ణం, సాగునీటిపారుదల అంశాలను డిప్యూటీ సీ ఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆఖరు ఆయకట్టుకు దేవాదుల నీరు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ భీం ఘన్ పూర్ రిజర్వాయర్ కు సాగునీరు వచ్చేట్టు చర్యలు చేపట్టాలని కోరారు. దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన వివిధ దశలు, ఇప్పటి వరకూ పూర్తయిన వివిధ దశల పనులు, భూసేకరణ, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్



ద్వారా సాగునీటిపారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు వివరించారు. ముందుగా మంత్రులు సమక్క సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించి, గంగారం లోని దేవాదుల ఇంటెక్ పంప్ హౌస్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దేవాదుల పంపు హౌజ్ వద్ద మల్లంపల్లి మండల కొడిశల కుంటలో రూ. 2.7కోట్లతో చేపట్టిన 33/11 కెవి విద్యుత్తు ఉప కేంద్రం ను శిలా ఫలకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఇతర మంత్రులతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా ములుగు మండలంలోని గట్టమ్మ, బండారుపల్లి, జగ్గన్నపేట, లింగాల, నార్లపూర్, రొయ్యూరు, బుచ్చంపేట లలో రూ. 20.73 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. సమీక్షా సమావేశం అనంతరం తుపాకులగూడెం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద నుండి హెలికాప్టర్ లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి లు హైదరాబాద్ కు బయలుదేరారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలో మంత్రుల పర్యటన ప్రశాంతంగా ముగిసింది. ఈ సమావేశంలో ములుగు కలెక్టర్ దివాకర టీ.ఎస్., ములుగు ఇంచార్జీ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి వెంకటేష్, ఇరిగేషన్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గణపురం హనుమాన్ దేవాలయం సమీపంలో రోడ్డు ప్రమాదం

**కోటకాల్వ మూలమలుపు వద్ద అదుపు తప్పిన పల్సర్ బైక్**

**ఏసీ టెక్నీషియన్ గా పనిచేస్తున్న యువకుడి మృతి మరొకరి పరిస్థితి విషమం**

**108 వాహనంలో జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలింపు**

**రామప్ప కు వెళ్లి వస్తూ తిరుగు ప్రయాణంలో ప్రమాదం**

గణపురం,ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరి కి తీవ్ర గాయాలు కాగా అపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం భూపాలపల్లి కి చెందిన సింగరేణి ఉద్యోగిగా పనిచేస్తున్న మార్వి కుసుమాదర్ జగదీష్ , భూపాలపల్లి పట్టణం కార్ల్ మారక్స్ కాలనీకి చెందిన ఏసి టెక్నీషియన్ గా పనిచేస్తున్న దాసరి జగదీష్ జగదీశ్ లు ఆదివారం పల్సర్ ద్విచక్ర వాహనంపై ములుగు జిల్లా రామప్ప





దేవాలయానికి వెళ్ళి తిరుగు ప్రయాణంలో మండల కేంద్రం సమీపంలోని కోట కాల్వ మూలమలుపు వద్దకు అతి వేగంగా రాగ ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఎడమవైపు రోడ్డు క్రిందకు దూసుకెళ్లింది దీంతో ఇద్దరు యువకులకు బలమైన గాయాలు కాగా ఈ ప్రమాదంలో ఏసి టెక్నీషియన్ గా పనిచేసే దాసరి జగదీశ్ (24) అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ పై ఉన్న మరో వ్యక్తి మార్వి కుసుమాదర్ జగదీష్ బలమైన గాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ప్రమాద విషయం తెలుసుకున్న గణపురం ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ అమూల్య సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన, గాయపడ్డ ఇద్దరిని 108 వాహనంలో భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బైకు ప్రమాదం జరిగిన సమయంలో 120 వేగంతో వెళుతున్నట్లు స్పీడ్ మీటర్ లో కనిపిస్తుంది. ప్రమాద ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. పండగపూట ప్రమాదం జరగడంతో ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మూలమలుపు వద్ద సూచిక బోర్డులు లేక ప్రమాదాలు

హనుమాన్ దేవాలయం కోట కాలువ మూలమలుపు వద్ద సూచిక బోర్డులు లేక పోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కాల్వను అనుకొని భారీగా చెట్లపొదలు ఉండడంతో ఇరువైపులా వచ్చే వాహనాలు



కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు మూలమలుపును సూచించే రేడియం బోర్డులు లేకపోవడం వల్లే వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి ఇరువైపులా బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న ప్రజా ప్రభుత్వం



**పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్నాం**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**52 మంది లబ్ధిదారులకు 22 .50 లక్షల చెక్కులు**

**పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ టౌన్, ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 మంది లబ్ధిదారులకు బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 52 మంది లబ్ధిదారులకు రూ 22.50 లక్షలు విలువగల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందిన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఎల్ వో సి, సీఎంఆర్ ఎఫ్ ద్వారా అవసరం అని



వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయంగా ఉంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి విఘాతం



## సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

హనుమకొండ టౌన్, ఆగస్టు 10 ,మేజర్ న్యూస్ సూర్య: దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితా నుండి ఓటర్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి విఘాతమని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో హనుమకొండ మండల సమితి సమావేశం అలవాల రాజు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితా నుండి ఓటర్లను తొలగించడం ,కొత్త ఓటర్లను సృష్టించడం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. ఏది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని వారు తెలిపారు. మండలంలో స్థానిక ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమ పోరాటాలు చేయాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 20 నుంచి 22 తేదీ వరకు మూడు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో ఘనంగా జరగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శులు దామెర సుదర్శన్, గుంటీ రాజేందర్, నాయకులు పొనుగోటి రాంగోపాల్ చారి, కట్కూరి కృష్ణ, పూజారి అమృతయ్య, రోంటాల రమేష్ దేవా, కోడెపాక బాబు, పొక్కుల సదానందం, దేవరకొండ రమేష్, జూకంటి పద్మ, మలోతు మంగ, పొన్నాల హరిక్రిష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.



## గ్రేస్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య: లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రేస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్బంగా స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. అనంతరం ఫంక్షన్ హాల్ ను పరిశీలించి, అందరికీ అందుబాటు ధరలలో ఫంక్షన్ హాల్ అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ద్రోహం చేసిన పార్టీ బిఆర్ఎస్

### కాంగ్రెస్ ఓబీసీ నాయకులు రాగం ఐలయ్య యాదవ్



మల్హార్, ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య : పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 34 శాతం ఉన్న బీసీలను 23 శాతానికి తగ్గించింది బిసిలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ బిసిల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంథని నియోజకవర్గ ఓబీసీ సీనియర్ నాయకులు రాగం ఐలయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. యాదవ కులస్తులకు గొర్ల పంపిణీ చేస్తామని డిడిలు తీయించి వెయ్యికోట్లు రూపాయలు యాదవులను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కోసం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ బిల్లుకు సహకరించని పార్టీలకు బీసీలు బుద్ధి చెబుతారని అన్నారు.

# జస్ట్ ఒక్క క్లిక్‌తో ఇందిరమ్మ ఇళ్ల స్టేటస్ చెక్

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు తమ బిల్లుల స్టేటస్ను సులభంగా తెలుసుకోవడానికి కొత్త ఆన్లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇకపై లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే, తమ ఇంటి బిల్లు ఎక్కడి వరకు వచ్చింది, ఏ దశలో ఉంది, లేదా ఏ కారణంతో ఆగిపోయింది వంటి పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో పొందవచ్చన్నారు . జిల్లా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగం గా కొనసాగు తున్నాయని, ఈ స్కీమ్ కింద గుర్తించిన లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారన్నారు. పనులు ఆధారంగా ప్రభుత్వం కూడా నిధులను జమ చేస్తోందని, ప్రతి సోమవారం బిల్లుల చెల్లింపు కొనసాగుతోందన్నారు. అయితే చాలా మంది తమ ఖాతాలో డబ్బులు పడ్డాయా లేదా అనేది తెలుసుకోవటానికి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.బిల్లుల పేమెంట్ గురించి తెలుసు కునేందుకు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణశాఖ కీలక నిర్ణయం తీసుకుందన్నారు . ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతితో పాటు బిల్లుల పేమెంట్ వివరాలను సులభంగా తెలుసుకునేందుకు వీలుగా వెబ్ సైట్ లో ఆప్షన్లను తీసుకొచ్చిందని పేర్కొన్నారు.లబ్ధిదారుల వివరాలు, ఇళ్ల పురోగతి, బిల్లుల చెల్లింపుల స్టేటస్ చెక్ చేసుకునేలా మాడిఫై చేసిందన్నారు. బిల్లుల పేమెంట్ తో పాటు ఇంటి పురోగతి స్టేటస్ తెలుసుకునేందుకు లబ్ధిదారులు ముందుగా http://indirammaindlu .telangana.gov.in వెబ్సైట్లోకి వెళ్ళి.. హోం పేజీలో స్టేటస్ పైకి వెళ్లాలని తెలిపారు. ఇక్కడ ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ నెంబర్ లేదా అప్లికేషన్ నెంబర్ ను ఎంట్రీ చేసి సబ్మిట్ చేస్తే మీ ఇంటి నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు డిస్ ప్లే అవుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన ఆప్షన్స్ తో లబ్ధిదారులు తరచూ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. నేరుగా http://indirammaindlu .telangana.gov.in వెబ్సైట్లోనే సంబంధిత సేవలను చాలా సులభంగా పొందొచ్చన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేయడం, ఫిర్యాదుల స్వీకరణ కోసం 040-29390057 టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు



గీసుగొండ ఆగస్ట్ 10 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు. శుక్రవారం కీర్తినగర్,ఎలుకుర్తి గ్రామంలో ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలి వెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు .యువకుల కేరింతలు మధ్య బోనాలు,ఊరేగింపు నిర్వహించారు. ప్రజలు ఉపవాసాలతో బోనాలు వండి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.

## విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా ఎండీ ఉస్మాన్, ఆర్ భాస్కర్ రావు



రాయపర్తి,ఆగస్టు 10(మేజర్ న్యూస్ సూర్య):మండల విశ్రాంత ఉద్యోగులు నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని చిన్న బడి లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఎండి ఉస్మాన్ ఖాన్,కార్యదర్శి గా రావుల భాస్కరరావు,అసోసియేట్ ప్రెసిడెంట్ గా బిల్లా విజయలక్ష్మి,ఉపాధ్యక్షులుగా ఆకుల నరేందర్ రావు, పెదగొని ప్రేమ నీల,కోశాధికారిగా ఎండీ రహీం ఖాన్, జాయింట్ సెక్రటరీగా పబ్బోజు సోమలక్ష్మి, ఎనగందుల భాగ్యమ్మ,పబ్లిసిటీ సెక్రటరీగా అబ్బోజు రామ్మోహన చారి,సలహాదారులుగా ఉప్పు రామ్మూర్తి,కాంచనపల్లి వనజారాణి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిఏలు వెంటనే విడుదల చేయాలని కోరారు.పిఆర్సి కమిటీ వేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీపాద సోమయ్య,ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



## 12 న మాదిగ జర్నలిస్ట్ ల చలో హైదరాబాద్

### మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర 2వ మహా సభ ను విజయవంతం చేద్దాం

### టీఎంజెఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్

పరకాల, ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య: మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయాలని టిఎం జెఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల లో మాదిగ జర్నలిస్ట్ ఫోరం సమావేశం మడికొండ పవన్ అధ్యక్షతన నిర్వహించగా టీఎంజెఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ హాజరై మాట్లాడుతూ ఈ నెల 12న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర 2వ మహా సభను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో టీఎంజెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, టీఎంజెఫ్ జిల్లా నాయకులు శ్రీను, చుక్క సతిష్, పరకాల మండల అధ్యక్షుడు మడికొండ పవన్, రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## మద్యం మత్తులో వ్యక్తి దారుణ హత్య



కన్నాయిగూడెం, ఆగస్టు 10(మేజర్ న్యూస్ సూర్య): మద్యం మత్తులో ఓ వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి కి పాల్పడి హత్య చేసిన ఘటన మండలంలోని సర్వాయి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏటూరు గ్రామానికి చెందిన మడే రాజు(36) సర్వాయి గ్రామానికి చెందిన నలబోయిన బేబీని వివాహం చేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా సర్వాయి గ్రామంలో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నాడు.శనివారం అర్ధరాత్రి మాడె రాజు, కోరం రంజిత్ ఇరువురు మద్యం మత్తులో గొడవ పడడంతో క్షణిక ఆవేశానికి గురైన కోరం రంజిత్,మాడె రాజును కత్తితో దాడి చేసి హత్యకు పాల్పడ్డాడు.గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన ఏటూరునాగారం వైద్యశాలకు తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో రాజు మృతి చెందినట్టు తెలిపారు. మృతుడికి భార్య బేబీ, కుమారుడు రజినీకాంత్, కూతురు రాధిక ఉన్నారు.

# కష్టాల్లో పంచాయతీ కార్యదర్శులు

**నిధులు లేక... బిల్లులు రాక అవస్థలు**

**అభివృద్ధి పనులకు సొంత డబ్బు వెచ్చిస్తున్న వైనం**

**పాలకవర్గాలు లేరు.. ప్రత్యేకాధికారులు పట్టించుకోరు**

**ముఖ ఆధారిత హాజరుతో ఇబ్బందులు**

**గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి రేమల్లి శంకర్రావు**

**పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు**




గీసుగొండ ఆగస్ట్ 10 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామపంచాయతీలో నిధులు లేక ఒక కార్యదర్శి19 నెలలుగా ట్రాక్టర్ డీజిల్, వీధి దీపాల కొనుగోలు, ఇతరత్ర మరమ్మతుల కోసం సొంతంగా రూ.2 లక్షలు ఖర్చు చేశాడు.ఇలాంటి పరిస్థితి జిల్లాలోని దాదాపు గ్రామపంచాయతీ కార్యదర్శులంతా అనుభవిస్తున్నట్లుగా తెలుస్తున్నది. పంచాయతీ పాలకవర్గాలు లేక ఇప్పటికే 19 నెలలు కావొస్తుంది. ప్రత్యేకాధికారులు ఉన్నారంటే ఉన్నారన్నట్లుగానే ఉంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కథానాయకుడై నడిపించాల్సిన కార్యదర్శే ప్రస్తుతం కష్టాల్లో ఉండడం గమనార్హం.

## పంచాయతీ కార్యదర్శులపై అదనపు పని భారం



గీసుగొండ మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా 20మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. గతంలో గ్రామాల అభివృద్ధి పనులు, మరమ్మతులు,నిధుల వ్యవహారమంతా సర్పంచ్లు,పాలకవర్గాలు చూసుకునేది. కాగా పాలకవర్గాల గడువు పూర్తయ్యి19 నెలలు కావస్తుంది.అప్పటి నుండి ప్రతీ గ్రామానికి ప్రభుత్వం ప్రత్యేకాధికారిని నియమించింది.ఇతర శాఖల్లో కీలకంగా ఉన్నవారికే ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు అప్పగించడంతో వారు గ్రామాలపై సరైన దృష్టి పెట్టడంలేదు.తమ సొంత శాఖలకే ప్రాధాన్యత ఇస్తున్నారు.ఎప్పుడో ఒకసారి గ్రామాలకు వస్తున్నప్పటికీ సలహాలు, సూచనలకే పరిమితమవుతున్నారు. దీంతో భారమంతా స్థానికంగా ఉండే పంచాయతీ కార్యదర్శిపైనే పడుతోంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమ్మతులు,గ్రామ నిర్వహణ,సిబ్బంది జీతభత్యాలు,పన్నుల వసూళ్లు, ఆదాయ,వ్యయాల లావాదేవీలు, నెలవారి చెల్లింపులు తదితర విషయాలన్నీ వీరే పర్యవేక్షించాల్సి వస్తోంది.ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు.

## పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

## రేమల్లి శంకర్రావు - కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు

గ్రామ పంచాయతీలకు రావాల్సిన కేంద్ర, రాష్ట్రాల నిధులు వెంటనే విడుదల చేయాలని కార్యదర్శుల పోరం మండల అధ్యక్షులు శంకర్ రావు తెలిపారు19 నెలలుగా పంచాయతీల ఖాతాల్లో నిధులు రాకపోవడంతో అబివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. వీధి దీపాలకు సంబంధించిన బిల్లులు సైతం విద్యుత్ శాఖకు బకాయి పడుతున్నామని,పన్నుల రూపంలో వసూలైన ఇతరత్రా ఆదాయం సాధారణ ఖర్చులకే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఏదైనా మరమ్మతులు, అత్యవసర అవసరాలకు తమ జేబులో నుంచి ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు.ఇటు పాలకవర్గాలు లేక,అటు గ్రాంట్లు,నిధులు రాక తాము ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ముఖ ఆధారిత హాజరుతో కూడా ఇబ్బందులు పడుతున్నామని, కొన్ని మారు మూల గ్రామాల్లో మొబైల్ లో సిగ్నల్స్ లేకపోవడంతో ముఖ హాజరు కు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు.



# కోల్ బెల్ట్ లో భారీ చోరీ

**భూపాలపల్లి లక్ష్మీ నగర్ లో పది ఇళ్లలో దోపిడి**

**రాఖీ పండుగకు స్వగ్రామాలకు వెళ్లిన కుటుంబాలు**

**తాళాలు వేసి ఉన్న ఇండ్ల నే టార్గెట్ చేసిన దొంగలు**

**30 తులాల బంగారం వెండి లక్షకు పైగా నగదు అపహరణ**

**రంగంలోకి దిగిన క్లూస్ టీం**

**ఘటన స్థలాన్ని సందర్శించిన భూపాలపల్లి**

**సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్**

**కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడి**







భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 10 మేజర్ న్యూస్: భూపాలపల్లి కోల్ బెల్టు లో శనివారం రాత్రి భారీ చోరీ జరిగింది. పక్కా ప్రణాళికతో తాళాలు వేసి ఉన్న ఇండ్ల నే లక్ష్యంగా చేసుకొని దొంగలు దోపిడీకి పాల్పడ్డారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా భూపాలపల్లి లక్ష్మీ నగర్ కు చెందిన సుమారు 10 కుటుంబాలు తమ స్వగ్రామాలకు వెళ్లారు. ముందస్తు ప్రణాళికతోనే దొంగలు తాళాలు వేసి ఉన్న ఇళ్లను గమనించి శనివారం రాత్రి ఇళ్లకు వేసిన తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. బీరువా తాళాలను పగలగొట్టిన దొంగలు మొత్తం 30 తులాల బంగారం కొంత వెండి లక్షకు పైగా నగదును అపహరించారు. రాఖీ పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు వెళ్లిన కుటుంబాల వారికి దొంగతనం జరిగిన సమాచారం తెలిసిన వెంటనే భూపాలపల్లి చేరుకొని తమ ఇళ్లలో బంగారం నగదు వెండి అపహరణకు గురికావడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన క్లూస్ టీం దొంగతనాలు జరిగిన ఇంటిలో అనువణువు క్షుణ్ణంగా పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. పక్కా సమాచారంతోనే ఈ దోపిడీ జరిగి ఉంటుందని కాలనీవాసులు భావిస్తున్నారు. స్థానికంగా ఉన్న దొంగలేనా లేక అంతర్రాష్ట్ర ముఠా దొంగతనానికి పాల్పడిందా అనే కోణంలో పోలీసులు ఆరాతీస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న సిసి ఫుటేజ్ ను కూడా పరిశీలిస్తున్నారు. దొంగతనం జరిగిన ఇళ్లను భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే విచారణ ప్రారంభించామని అన్ని కోణాల్లో దర్యాప్తు పూర్తి చేసి దొంగలను పట్టుకుంటామని ఆయన తెలిపారు.

# కూటికోసం కోటి తిప్పలు





పాములు ఆడిస్తూ జీవనం

బంగారం లాంటి బాలల బతుకులు కూడా

బాటలో బతుకు ఆటలే

ఇలాంటి వారి బతుకులు మారేది

ఎన్నడు బాధలు తీరేది ఎన్నడు?

పాలకులు మారిన మా బతుకులు మారలే

తాతలతండ్రుల ఆస్తులు లేవు తలదాచుకోను గూడు లేదు

పాములాటే మా జీవనాధారం

ఎస్కే యాకు పాషా చాంద్ పాషా గోడు



తొర్రూర్ ఆగస్టు 10 మేజర్ న్యూస్ (సూర్య) : సూర్య డివిజన్ ప్రతినిధి ప్రత్యేక కథనం కూటికోసం కోటి తిప్పలు అన్న సామెత, ముమ్మాటికి నిజమని నిరూపించే సాక్ష్యంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆదివారం ఎదురృడింది.పాములాట ఆడుకుంటూ బంగారం లాంటి బాలల భవిష్యత్తును బజార్లో పడుకోబెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నా రెండు కుటుంబాలు మీడియా కెమెరాకు చిక్కాయి. వివరాల్లోకి వెళ్తే రాయపర్తి మండలం సన్నూరు క్రాస్ రోడ్డు వద్ద కొన్నేళ్లుగా ఎస్ కే యాకూబ్ పాషా, చాంద్ పాషా అని రెండు కుటుంబాలు డేరాలు వేసుకొని ఎలాంటి జీవనం ఆధారం లేక తాతల తండ్రుల నాటి నుండి పాములాటే వృత్తిగా ఎంచుకొని అన్నమో రామచంద్రా అంటూ తొర్రూరు పట్టణ కేంద్రంలో పాములాట ఆడించి, అరకోరా వచ్చిన డబ్బులతో జీవనం వెళ్లదీస్తున్నారు. ఈ విషయంపై సూర్య డివిజన్ ప్రతినిధి అడగగా ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారలేదని తాతల తండ్రుల నాటి నుండి వారసత్వంగా వస్తున్న ఈ పాములాటే మా జీవితాలకు జీవనాధారంగా మిగిలిందన్నారు. ఉండడానికి ఇల్లు తినడానికి తిండి చదువుకోవడానికి మా పిల్లలకు ఎలాంటి అవకాశాలు లేకపోవడం మూలంగానే కటిక దారిద్రంలో కొట్టుమిట్టాడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు గత కొంతకాలంగా ఓట్ల కోసం మాత్రమే వారిని కలుస్తారని ఎన్నికల తర్వాత వారి వైపు కన్నెత్తి కూడా చూడరని వారు తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు గడిచిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా కనిపించడం పరిపాటిగా మారింది. ఇలాంటి బతుకులను మార్చేది ఎన్నడు,వారి బాధలు తీరేది ఎన్నడు అంటూ ప్రజలు స్థానికులు నివ్వరపోతున్నారు. ప్రభుత్వాలు ఒకవైపు అభివృద్ధి మంత్రం జపిస్తూ అవినీతికి పాల్పడడమే ఆనవాయితీగా మారిందని ప్రజల నానుడి భారతదేశంలో రాజ్యాంగ హక్కులు కూడా వీరికి వర్తింపకపోవడం దౌర్భాగ్యంగా కనిపించడం విశేషం. కనీసం కూడు గుడ్డ నీడ అనేది కూడా నోచుకోకపోవడం పాలకుల అవినీతి తీరుకు నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తుంది. ఎవరు అధికారంలోకి వచ్చినా తాత్కాలిక ప్రయోజనాలు చేకూరుస్తూ శాశ్వత ప్రయోజనాలను పక్కన పెట్టడం మూలంగానే దీనికి కారణం అని చెప్పవచ్చు. దీనంతటికీ మూల కారణం ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి అవకాశాల వైపు నడిపించకుండా తాత్కాలిక ప్రయోజనాల వైపు ప్రజల్ని మళ్లిస్తూ పాలన కొనసాగించడమే, ఈ దౌర్భాగ్యమైన జీవితాలకు కారణమని నానుడి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాలాంటి జీవితాలను గుర్తించి సంక్షేమ పథకాలు మాకు సమకూర్చే విధంగా ప్రయత్నాలు చేపట్టి మా జీవితాలను మార్చాలని కోరుతున్నారు. ఇలాంటి జీవన విధానాలపై ప్రభుత్వ ప్రజాప్రతినిధులు గాని అధికారులు కానీ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే?

## ఘనంగా పుంజాల శివశంకర్ జయంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 10,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామంలో జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పోగుల సారంగపాణి ఆధ్వర్యంలో మున్నూరు కాపు ముద్దు బిడ్డ కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ పుంజాల శివశంకర్ 96వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూస్వయం కృషితో శివశంకర్ కేంద్రమంత్రిగా, గవర్నర్, కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పలు హోదాలో ఆయన ప్రజలకు సేవలు అందించారని పేర్కొన్నారు. న్యాయకోవిధుడు,బీసీల అభ్యున్నతి కొరకు అహర్నిశలు పాటుపడిన ఆయన సేవలు మరువరాదని అన్నారు.

ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల నాగరాజ్ ,చేపూరి ప్రభాకర్, పొన్న రాజేష్ ,జాబు శ్రీధర్ , రంగు కుమార్, రంగు ఎల్లయ్య ,రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుమారస్వామికి ఘన నివాళులు

పరకాల, ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య: పరకాల వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న కామారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కుమారస్వామి గత పది రోజులు నిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదివారం కుమారస్వామి పార్థిక దేహానికి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంక దాసరి అశోక్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కోగిల శంకర్, బోట్ల భద్రయ్య ,నాగెల్లి కోట యాదగిరి, డబ్బా రాజయ్య, శ్రీపతి రాజయ్య ,శ్రీపతి కుమారస్వామి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల అతి వేగాన్ని నియంత్రించాలి

### సామాజిక కార్యకర్త మామిడిపెల్లి రమేష్



వెంకటాపూర్(రామప్ప) ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య : వాహనాల అతివేగాన్ని నియంత్రించాలని సామాజిక కార్యకర్త మామిడిపెల్లి రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు, మల్లంపల్లిలోని కెనాల్ బ్రిడ్జి కుంగిపోవడంతో ఇసుక లారీలను జంగాలపల్లి నుండి వెంకటాపూర్ వైపు మళ్ళిస్తుండంతో వాహనాల రద్దీ ఎక్కువగా పెరిగిందని, దానికి తోడు లారీలు అధిక లోడుతో అతివేగంగా వస్తున్నాయని రమేష్ అన్నారు, లారీలు అధిక లోడుతో వస్తుండంతో రోడ్లు గుంతలు పడుతున్నాయని, ప్రమాదాలుకూడా జరిగే అవకాశం ఉందని ఇలాంటి తరుణంలో వాహనాల అతి వేగాన్ని సంబంధిత అధికారులు నియంత్రించాలని ఈ సందర్భంగా రమేష్ కోరారు.



# సైడ్ కాలువ లేక నిలిచిపోయిన మురుగు నీరు

### దోమల తో ఇబ్బందులు పడుతున్న తండావాసులు

### ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### పైప్ లైన్ వేసిన శ్రీనివాస్ రెడ్డి

### కృతజ్ఞతలు తెలిపిన తండావాసులు

రాయపర్తి, ఆగస్టు 10(మేజర్ న్యూస్ సూర్య): మండలంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని సూర్య తండా గ్రామానికి చెందిన మునావత్ విజయ,మునావత్ కీర్యా,గుగులోత్ జగ్ని,గుగులత్ శ్రీను ల ఇండ్ల చుట్టూ మురుగు నీరు చేరి నీటమునిగాయి. తమ ఇండ్ల చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలతో తీవ్ర ఇబ్బం





దులను ఎదుర్కొంటున్నామని బయటకు వెళ్ళలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని .గ్రామ పంచాయితీ కార్యదర్శికి,మండల అధికారులకు తమ గోడు చెప్పిన తమను పట్టించుకోకపోవడంతో గ్రామస్తుల సహాయంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఫౌండేషన్ ప్రతినిధులతో జెసిబి సహాయంతో సైడ్ కాలువ తిపించి పైప్ లైన్లు పనులను చేపట్టడం జరిగిందని అన్నారు.ఇక మీదట వర్షపు నీటితో తాము ఇబ్బంది పడకుండా శాశ్వత పరిష్కారం చేసిన శ్రీనివాస్ రెడ్డి కి సూర్య తండ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి రుణపడి ఉంటామని తండావాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్ రాథోడ్, మాజీ ఎంపిటిసి మూణావతి వెంకన్న, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సంకినేని ఎల్ల స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన విదేశీ

వెంకటాపూర్(రామప్ప) ఆగస్టు10 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో గల పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయమును జపాన్ దేశానికి చెంది(టోమా సకా) ఆదివారం సందర్శించగా వారికి ఆలయ అర్చకులు శర్మ,ఉమాశంకర్లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అనంతరం ఆలయ చరిత్ర, శిల్పకళా ప్రాముఖ్యత గూర్చి టూరిస్ట్ గైడ్ సాయినాథ్, టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు వివరించారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించి సరస్సు లో బోటు షికారు చేసి ఆనందించారు.



# రజక యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రావుల వెంకటేష్



కమలాపూర్ ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య : మర్రిపల్లిగూడెం రజక యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రావుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఉప్పుల రాజ్ కుమార్, కోశాధికారిగా కొప్పుల రాజు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రజక యూత్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ మూడు సంవత్సరాలు కొనసాగుతుంది వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రజకుల అభ్యున్నతి కోసం ఈ కమిటీ పాటు పడుతుందని తెలిపారు. రజకులలో ఉన్న యువకులు విద్యకు దూరం కాకుండా ఎలాంటి మత్తు పదార్థాలకు,చెడు వ్యసనాలకు బానిస కాకుండా అవగాహన కల్పిస్తూ ముందుకు వెళతామని అన్నారు.

తమ పై నమ్మకం తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రజక సంఘం నాయకులకు,యూత్ అసోసియేషన్ నాయకులకు నూతన కమిటీ ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన రజక యూత్ అసోసియేషన్ సభ్యులకు గ్రామంలోని పలు పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

### 11న పాలిటెక్నిక్ సీట్లకు

## స్పాట్ అడ్మిషన్లు




కాటారం, ఆగస్టు 10, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి ఈనెల 11వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్ కుమార్ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ 2025లో ఉత్తీర్ణులు అయినవారు, పాలీసెట్ రాయనివారు, పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 11న పాలిటెక్నిక్ కళాశాలలో వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చును అన్నారు. దరఖాస్తు ఫారం తో పాటు అన్ని సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను జతచేయాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ పొందినవారు తప్పనిసరిగా ఒరిజినల్ టి సి తో పాటు ఇతర ధృవపత్రాలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

### నూతన వధూవరులను

### ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తాడ్వాయి ఆగస్టు 10మేజర్ న్యూస్ సూర్య మండల కేంద్రానికి చెందిన కొత్తపేట శ్రీ రాములు – రజిత కుమార్తె రాగ సుధ వివాహం జిపి ఫంక్షన్ హాలులో జరుగగా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు, మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య ,మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామీ,సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి,మండల నాయకులు అనుమాండ్ల రాజీ రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్,రామారావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

### వడ్డెర సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా మల్లయ్య ఎన్నిక



తాడ్వాయి ఆగస్టు10మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మేడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య ను ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలుల మల్లు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని వడ్డెర సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి నియమించినందుకు రాష్ట్ర నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలి



తాడ్వాయి ఆగస్టు10మేజర్ న్యూస్ సూర్య : విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలని,విద్యార్థులకు విద్య అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపవచ్చని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం తాడ్వాయి మండలంలోని మండల తోగులో నూతనంగా నిర్మించిన పాఠశాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, డాక్టర్ తరుణ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క,డాక్టర్ తరుణ్ రెడ్డితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గుత్తికోయ గూడాలలో చిన్నారులకు విద్య అందించాలని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాల



**చెట్లను,అడవులను రక్షించాలి**

**డాక్టర్ తరుణ్ రెడ్డి సేవలు మరువలేనివి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



కల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తుందని,ఈ ప్రాంతం అభయ అరణ్యంలో ఉండడం ద్వారా అనుమతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఈ తరుణంలోనే ఈ ప్రాంతంలోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో పీపుల్ హెల్పింగ్ సెంటర్ ఎన్ జి ఓ సంతోష్ 2020 కరోనా నుంచి ఈ ప్రాంతంలో మాతో కలిసి తమ సేవలను అందిస్తున్నాడని,చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం గతం సంవత్సరం లో తక్కలపాడు లో స్కూల్ నిర్మించారని, ఇక్కడ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని,సహకరిం చడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.విద్య అందరి ప్రాథమిక హక్కు అని,గిరిజన ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పిస్తూ,







విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం చక్రవర్తి హాస్పిటల్ డాక్టర్ తరుణ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి చేతికి రాఖీ కట్టారు.అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి,కలెక్టర్,డాక్టర్ తరుణ్ రెడ్డి, ఎన్జీవో సంతోష్ కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవిందర్,చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరుణ్ రెడ్డి, మండల అధికారులు డిప్యూటీ తాహాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమనావాణి, మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్,ఎన్ జి ఓ సంతోష్, ములుగు డిఎస్పి రవీందర్, సీఐ దయాకర్ ,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య,చక్రవర్తి హాస్పిటల్ సిబ్బంది సూర్య ప్రకాష్, చారి,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాలను డాక్యుమెంట్ల రూపంలో పార్టీ నేతలకు అవగాహన కల్పించిన ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ

**వీక్షించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల, ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటర్ల జాబితా తయారీలో ఎన్నికల కమిషన్ అక్రమాలపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సిద్ధం చేసిన పి పి టి(పవర్ పాయింట్ ప్రజెంటేషన్) ను జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వీక్షించారు. ఓటర్ల జాబితా బండారాన్ని డాక్యుమెంట్లతో సహ రాహుల్ గాంధీ బయటపెట్టారని, ఈసీ అక్రమాలకు పాల్పడిందంటూ పలు ఆధారాలను రాహుల్ గాంధీ బయటపెట్టారు అని, ప్రతిపక్ష నేత ఆధారాలతో ప్రెస్ మీట్ పెట్టి ఓటర్ లిస్టులో జరుగుతున్న పొరపాట్లను దేశ ప్రజలకు వివరించిన పట్టించుకోవడం లేదని, దీనిపై కేంద్రం వెంటనే స్పందించాలన్నారు.ఇటీవల పలు రాష్ట్రాలు అసెంబ్లీ, గతేడాది లోక్సభ ఎన్నికల్లోనూ అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఎన్నికల ఫలితాలపై తాము పరిశోధన చేశామని రాహుల్ గాంధీ చెప్పారు. ఎగ్జిట్, ఒపీనియన్ పోల్స్కు భిన్నమైన ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ఎన్నికలపై విశ్లేషణ, పరిశోధనలో మా అనుమానాలకు సంబంధించిన పలు ఆధారాలు బయటపడ్డాయని లోక్సభ ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రకటించారు. పార్టీ ఆదేశాల ప్రకారం త్వరలోనే నియోజకవర్గంలో బూత్ కి ఇద్దరు చొప్పున ఏర్పాటు చేసి,ఓటర్ లిస్టులో ఉన్న అక్రమాలను బయటపెడతామన్నారు.

## జయశంకర్ ఉద్యాన వనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

**అన్ని జిమ్ పరికరాలు ఏర్పాటు చేయాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి పరిశీలన**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 10 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని జయశంకర్ ఉద్యాన వనాన్ని సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం ఉద్యానవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్క్ ను పరిశీలించారు.చెడిపోయినా జిమ్ కి సంబంధించిన ప్రతి పరికరం ఇంకా అవసరమైన జిమ్ పరికరాలు , పార్క్ లో ఉన్న సైడ్ డ్రైన్ పైకప్పు పూర్తి గా నిర్మాణం చేయాలని అలాగే ఇక్కడ ఉన్న క్యాంటీన్ ను వెను వెంటనే ఉపయోగం లోకి తీసుకు రావాలని పార్క్ లో లైటింగ్, ఫౌంటెన్ లైటింగ్ లు సి ఎస్ ఆర్ నిధుల నుండి వెంటనే అన్ని సౌకర్యాల ను అందుబాటులోకి





తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆంధ్రకు నీరు తరలించడానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్ర



మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

దేవాదుల ప్రాజెక్టు సృష్టికర్త కాదు ఐరన్ లెగ్ కడియం

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులు పూర్తి

15 రోజులలో చెరువులను నింపకపోతే నియోజకవర్గస్థాయిలో ధర్నా





జఫర్ గడ్, ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య: బనకచర్ల ద్వారా ఆంధ్రకు నీరు తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గురువైన చంద్రబాబుకు సహకరిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్నాడని స్టేషన్గన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆరోపించారు. ఆదివారం మండలంలోని దుర్గా తండా, కోణాచలం, సాగరం, తిడుగు ఐలోని మండలంలోని వెంకటాపూర్ గర్మిళ్ల పెళ్లి గ్రామాలలో ఇంటింటికి బిఆర్ఎస్, ఇంటింటికి కేసీఆర్ పథకాలు అనే కార్యక్రమాన్ని తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలోవిఫలమైన పరిస్థితిని వివరిస్తూ కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాల తేడాలను వివరిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని ప్రజల సుఖశాంతులతో ఉన్నారని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఓటు అడిగే హక్కు టిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని ఆయన పేరు తెలిపారు.దేవాదుల సృష్టికర్త అని చెప్పుకునే కడియం శ్రీహరి అప్పటి టిడిపి ప్రభుత్వంలో భారీ నీటి పారుదల మంత్రిగా ఉండి 17 నెలలు అయినా తట్టెడు మట్టి కూడా తీయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో మిగతా పని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేశామని ఆయన తెలిపారు. రిజర్వాయర్ల ద్వారా నీటి విడుదలకు ఏనాడు కడియం కృషి చేయాలని కడియం ఒక ఐరన్ లెగ్ అని ఆయన విమర్శించారు. 800 కోట్లు ఖర్చు చేశామని అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. జఫ్ఫర్గడ్ మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని చెప్పి ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు అని మండిపడ్డారు.కేసిఆర్ గారి వల్ల, బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలోనే దేవాదుల ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయి. ఇంకా 10 శాతం పనులు పూర్తయితే జనగాం జిల్లాలో సాగు నీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. కానీ ఇవన్నీ పట్టించుకోకుండా కడియం శ్రీహరి కాలయాపన చేస్తున్నారు అని ఆరోపించారు.రేవంత్ రెడ్డి పై కూడా ఆయన తీవ్రంగా స్పందిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై విషం చిమ్ముతూ, అది పనికిరాని ప్రాజెక్ట్ అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. ఈ అబద్ధపు మాటల వెనుక తెలంగాణ నీటిని బనకచర్ల ద్వారా ఆంధ్రకు తరలించే కుట్ర దాగి ఉంది. ఈ ద్రోహాన్ని ప్రజలు ఎప్పటికీ ఎప్పటికీ మర్చిపోరని అన్నారు.

దేవాదుల ప్రాజెక్టు ప్రగతి వివరాలు

2004–05లో 6,016 కోట్ల అంచనాతో ప్రారంభమైన దేవాదుల ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం 17,500 కోట్లకు పెరిగింది. ఇప్పటివరకు 14,188 కోట్లు ఖర్చయ్యాయి. మొత్తం పనులు 90% పూర్తయ్యి, 10% మాత్రమే మిగిలి ఉన్నాయి. 33,224 ఎకరాల భూసేకరణలో 30,268 ఎకరాలు పూర్తవగా, ఇంకా 3,000 ఎకరాలు మాత్రమే మిగిలి ఉన్నాయి.2018లో ప్రారంభమైన బ్యారేజ్ నిర్మాణం 2,121 కోట్ల వ్యయంతో 83 మీటర్ల ఎత్తు, 1,132 మీటర్ల పొడవు, 10 మీటర్ల వెడల్పుతో పూర్తయింది. దీని సామర్థ్యం 6.94 టీఎంసీలు. కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవాదుల పంప్ హౌస్ ద్వారా 65 టీఎంసీలు లిఫ్ట్ చేయాలనే లక్ష్యం ఉంది. అయితే, సి డబ్ల్యు సి అనుమతులు ఇంకా ఛత్తీస్గఢ్ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్నాయి. ప్రాజెక్టు ద్వారా 240 మెగావాట్ల జలవిద్యుత్, 1,500 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రణాళిక ఉంది. గోదావరి తీరం వెంబడి ఇప్పటికే భూపాలపల్లి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ద్వారా 1,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.కడియం శ్రీహరి కనీసం ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాడు. తస్మాత్ జాగ్రత్త కడియం శ్రీహరి రేపు ఎప్పుడైనా ఎన్నికలు వచ్చిన ప్రజలు నిన్ను స్టేషన్ఘనపూర్ నియోజకవర్గం నుండి తరిమేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికైనా సాగు నీటి సమస్యపై సమీక్షలు జరిపి, దేవాదుల ద్వారా అన్ని చెరువులు నింపాలి. లేకపోతే స్టేషన్ఘనపూర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతుల పక్షాన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఆకుల కుమార్, మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ శంకర్, యూత్ అధ్యక్షులు మారపల్లి కరుణాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకారపు యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు గోలి కవిత, ప్రధాన కార్యదర్శి రాధిక, నాయిని నరేష్, నాగరాజు రాజేశ్వర్ ఆయా గ్రామాల నాయకులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల గూడు కోసం కుమార్తెలు సాయం



చిట్యాల, ఆగస్టు 10 మేజర్ న్యూస్: శిథిలమైన ఇంటి తో ఇబ్బందులు పడుతున్న తల్లి దండ్రులకు ఎవరు సాయం చేయకపోవడంతో ఎట్టకేలకు ఏడుగురు కుమార్తెలు కలిసి రేకుల షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఆదివారం గృహ ప్రవేశ పూజ వేడుకలు నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బుర్ర నర్సయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తమ తండ్రి రాజకీయాలలో ఉన్నపుడు తన ఇల్లు మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు నివాసముగా ఉంది. ఎందరో కాంగ్రెస్ నాయకులు మండలములో ఎవరికి ఇబ్బంది ఉన్న ఆదుకున్న తమ తండ్రి మాజీ సర్పంచ్ బుర్ర నర్సయ్య గౌడ్ గత ఎన్నికల్లో గండ్ర వెంకటరమణరెడ్డి కి గెలుపుకు కృషి చేసినందుకు ఆదుకుంటానని చెప్పి ఆయన కూడా ఏమి చేయలేదు అన్నారు. గత సంవత్సరం ఇల్లు శిథిలవస్థకు చేరి భారీ వర్షాలకు ఇల్లు కూలి పోయింది. ఆ విషయం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లి నర్సయ్య దుస్థితి తెల్పడంతో స్పందించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయి స్తామని హామీ ఇచ్చారు. ఇటీవల ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం ఇచ్చి ఆదుకుంటారని ఎదురుచూస్తే నిరాశే మిగిలిందని కుటుంబ సభ్యులు అన్నారు. కూలి పోయిన



ఇంట్లో ఉన్న తల్లి తండ్రులను చూసిన మాజీ సర్పంచి బుర్ర నర్సయ్య కుమార్తెలు ఏడుగురు తలో కొంత సహాయం చేసుకొని తల్లి తండ్రులకు రేకుల ఇల్లు నిర్మించి ఆదివారం గృహ ప్రవేశం చేశారు.

# రైతు బీమా రెన్యువల్ చేసుకోవాలి

## ఆగస్టు 14 తో గడువు ముగుస్తుంది

## జిల్లా వ్యవసాయ అధికారి జాడిబాబు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 10 మేజర్ న్యూస్:రైతు బీమా రెన్యువల్ చేసుకోవాలని ఆగస్టు 14 తో గడువు ముగుస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి జాడిబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకం రెన్యూవల్ ప్రక్రియ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతుందని 2018 ఆగస్టు 15 నుంచి అమల్లో అమల్లోకి వచ్చిందని ఈ పథకంలో 18 నుండి 59 ఏళ్ల వయసుగల పట్టాదార్ పాస్ బుక్ కలిగిన రైతులు అర్హులని ప్రమాదం అనారోగ్యం లేదా ఇతర కారణాలవల్ల రైతులు మరణించినా నామినికి ఎల్ఐసి ద్వారా ఐదు లక్షలు ఒకేసారి అందజేస్తారని ఈ సందర్భంగా తెలిపారు ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని ప్రతి సంవత్సరం ఆగస్టు 15 నుంచి తదుపరి ఆగస్టు 14 వరకు భీమా చెల్లుబాటులో ఉంటుందని తెలిపారు రెన్యువల్ లేదా కొత్తగా నమోదు కావాలనుకునే రైతులు సమీపంలోని ఏఈఓ లేదా రైతు వేదికలో గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు పాస్ బుక్ ఆధార్, నామిని వివరాలు తాజాగా ఉండాలని తెలిపారు మరణం సంభవించిన వెంటనే ఏ ఈ ఓ కు సమాచారం ఇచ్చి అవసరమైన పత్రాలు సమర్పించాలని 2025 జూన్ 5.వరకు పట్టా పాస్ బుక్ పొందిన రైతులు అర్హులని జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబు వివరించారు.


# చిన్న వర్షానికి రోడ్లపై నీరు



**ప్రయాణికులకు , వ్యాపారస్తులకు ఇబ్బందిగా మారిన వర్షపు నీరు**

**బిజెపి మహిళా మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సంగీత**

పరకాల , ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణం లో చిన్న వర్షానికి రోడ్లపై నీ రు నిలిచిపోయి వాహన ప్రయాణికులకు, వ్యాపారస్తులకు ఇబ్బందికరంగా మారిందని బిజెపి మహిళా మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సంగీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొద్దిపాటి వర్షానికే కూరగాయల మార్కెట్ ఆవరణలో రోడ్డుపై వర్షపు నీళ్లు ఆగి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. పరకాల మెయిన్ రోడ్ పాత ఏటీఎం సెంటర్ దగ్గర ఇంతకుముందు వర్షం కారణంగా పెద్ద గా గుంత కావడం అప్పటికప్పుడు సిమెంట్ కంకర వేయించి దాని రిపేరు చేయించడం జరిగిందన్నారు. ఆదివారం కురిసిన వర్షానికి మళ్లీ అక్కడ నీరు ఆగి పెద్ద వాహనాలు వస్తుంటే ఆ నీళ్లు చిల్లి అక్కడ ఉన్న షాప్ లో కి రావడం జరుగుతుందని తెలిపారు. పరకాల పట్టణంలో పారిశుద్ధ్య వాహనాలు చెత్త బండ్లు వారానికి ఒకసారి కూడా రాకపోవడంతో ప్రజలు వర్షాకాలం లో చెత్త ఎక్కడ వేయాలో అర్థంకాక రోడ్డు మీద వేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వర్షాకాలంలో చెత్తను బయట వేయడం వల్ల అనేక రోగాలకు



దారితీస్తుందని కాబట్టి దోమల మందు చల్లించడం లాంటివి చేయాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాజపురోహిత్ సంగీత అధికారులను కోరారు.

# పేదల అభివృద్ధికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ



పరకాల, ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య: పేదల అభివృద్ధికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోహెడ శ్రీని వాసులు అన్నారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశా నుసారం ప్రతి ఆదివారం వార్డ్ మీటింగ్ లలో భాగంగా పరకాల మున్సిపా లిటీ పరిధిలోని 01వ వార్డ్ లోని సి ఎస్ ఐ స్కూల్ దగ్గర లో వార్డ్ ఇంచార్జ చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి ఆధ్వర్యంలో పట్టణ ఉపాధ్యక్షులు 1వ వార్డు నాయకులు ఒంటేరు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ ,పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ 18 నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరేలా కృషి చేయాలని, అలాగే 10 సంవత్సరాల నుండి గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని తెలిపారు. వార్డ్ లలో ఏవైనా సమస్యలు ఉంటే వార్డ్ ఇంచార్జ దృష్టికి తీసుకురావాలని అ సమస్యలను ఎమ్మెల్యే రేవూరి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి టికెట్ వచ్చిన అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో మడికొండ సంపత్, ఒంటేరు సుధాకర్, మద్దెల భద్రయ్య, బొచ్చు కైలాష్, బొచ్చు రాకేష్, దుబాసి వేణు, మడికొండ రాధ, దుబాసి స్వరూప, పాలకుర్తి నిర్మల, మద్దేల కళ్యాణి, మడికొండ భద్రమ్మ, సాంబరాజు రమ, గుడికందుల రాహుల్, పైండ్ల రవి, బొచ్చు రాకేష్, కొడపాక రాకేష్, మారుపట్ల సమ్మయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరంగయాత్రను విజయ వంతం చేయాలి



చిట్యాల, ఆగస్టు 10 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు నిర్వహించే హర్ ఘర్ తిరంగా యాత్ర విజయ వంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల ప్రాణత్యాగ ఫలితంగా వచ్చిన స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ఐకమత్యంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు.

## 13 లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి



చిట్యాల, ఆగస్టు 10 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఈ నెల 13 లోపు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోలని మండల వ్యవసాయ అధికారి శ్రీని వాస్ రెడ్డి కోరారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు రైతులు సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో రైతులు స్వయంగా వచ్చి దరఖాస్తు అందజేయాలని ఆయన సూచించారు. రైతు భీమా అప్లికేషన్ పత్రం పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆదారు కార్డు జిరాక్స్, పత్రాలతో మండలంలోని రైతు వేదిక లో రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని ఏవో శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# హర్జ్యాతండాలో మంచి నీటి కొరత



గీసుగొండ ఆగస్ట్ 10 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని హర్జ్యాతండా గ్రామములో ప్రజలు నీటి కోసం తిప్పలు పడుతూ పలు మార్లు పంచాయితి కార్యదర్శికి విన్నవించిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామములో రెండు మినీ వాటర్ ట్యాంకు లు ఉన్నా మిషన్ భగీరథ నీటి సప్లై నిర్వహణ సరిగా నిర్వహించక పోవటం తో ఇబ్బందులు పడుతున్నామని,గ్రామములో ఉన్న మంచి నీటి బావి మోటార్ కు మరమ్మత్తులు చేపించి నీటిని అందించాలని కోరిన పంచాయితి కార్యదర్శి పట్టించుకోవటం లేదని తెలిపారు.వర్షంలో సైతం చేతి పంపు నీరే దిక్క ఉతుందని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి నీటి కష్టాలని తొలగించాలని కోరుతున్నారు.నీటి కష్టాల పై త్వరలో కలెక్టర్ ను కలువనున్నట్లు వారు తెలిపారు.

# బచ్చన్నపేట విద్యార్థుల విద్యా యాత్ర

## చరిత్ర, సంస్కృతి, ప్రకృతి మేళవింపు

బచ్చన్నపేట, ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య: బచ్చన్నపేట మండలానికి చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రాష్ట్రపతి నిలయం, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ, రాష్ట్ర మ్యూజియం, పురావస్తు మ్యూజియం పరిసరాలను సందర్శించి అరుదైన అనుభవాన్ని సొంతం చేసుకున్నారు.జూలై 16 న రాష్ట్రపతి నిలయం సందర్శన ప్రొసీడింగ్ రావడంతో, అవకాశం ఉన్నట్లు తెలుసుకుని, అందులో ఉన్న నెంబర్ కు కాల్ చేసి ఎం. ఝాన్సీ లక్ష్మి , కావలసిన తేదీ ని ఎంపిక చేసుకోవడం జరిగింది. సహచర ఉపాధ్యాయులు రాజు, యాదగిరి, రాజు గార్లతో చర్చించి ఆగస్టు 7 న నిర్ణయించారు. స్లాట్ బుకింగ్ అనంతరం ధృవీకరణ వచ్చాక ఏర్పాట్లు మొదలయ్యాయి.పల్లెవెలుగు బస్సు ఛార్జీ, మ్యూజియం, ప్లానిటోరియం టికెట్లతో ఒక్కొక్కరి నుండి 500 వసూలు చేయగా, కొంతమంది విద్యార్థుల ఖర్చు ఉపాధ్యాయులే భరించారు. హెచ్‌ఎం రిటైర్మెంట్, ఎఫ్ ఏ -వన్ పరీక్షలు, ఆడిటింగ్ వంటి బిజీ షెడ్యూల్ మధ్య కూడా యాత్రా ప్రణాళికను నిలబెట్టారు. ఆగస్ట్ 7 తెల్లవారుజామున వంటవారు ఉప్మా,టమోటో చట్నీ, పులిహోర సిద్ధం చేశారు. మినరల్ వాటర్ క్యాన్లు, పేపర్ ప్లేట్లు, చెత్త సంచులు సిద్ధం చేశారు. ఉదయం 6:30కి బస్సు





బయలుదేరి, ఘట్కేసర్ ఔటర్ వద్ద ఇతర ఉపాధ్యాయులు జాయిన్ అయ్యారు. బొల్లారం గేట్ వద్ద అల్పాహారం అనంతరం రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. రిజిస్ట్రేషన్ సమస్యను వాట్సాప్ ధృవీకరణతో పరిష్కరించారు.రాష్ట్రపతి నిలయం సందర్శనలో 1860 నాటి హెరిటేజ్ బంగ్లా, దర్బార్ హాల్, ప్రెసిడెంట్ డైనింగ్ రూమ్, చెరియల్ ఆర్ట్తో అలంకరించిన అండర్గ్రౌండ్ టన్నెల్, రాక్ గార్డెన్, హెర్బల్ గార్డెన్, బటర్ఫ్లై గార్డెన్, 160 ఏళ్ల వయస్సు గల టాకింగ్ ట్రీ వటవృక్షం, మేజ్ గార్డెన్, చారిత్రక జెండా స్తంభం ప్రతిరూపం, రాతి శిల్పాలు, సాంప్రదాయ బావులు వంటి అనేక ఆకర్షణీయ ప్రదేశాలను విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు.తర్వాత తెలంగాణ అసెంబ్లీని సందర్శించి, హౌస్ సీటింగ్, సెషన్ల నిర్వహణపై ఎస్పీ మార్గదర్శనం పొందారు. అనంతరం రాష్ట్ర మ్యూజియంలో ఈజిప్టు మమ్మీ, విలువైన పురావస్తు ప్రదర్శనలను చూశారు. సాయంత్రం 7:45కి తిరిగి పాఠశాల పాయింట్ చేరుకున్నారు. విద్యా యాత్ర విద్యార్థులకు చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, ప్రకృతి అందాలు, ప్రభుత్వ వ్యవస్థపై ప్రత్యక్ష అనుభవాన్ని అందించింది. ఈ విజయవంతమైన టూర్ విజయవంతం కావడానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, సహాయక సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## జనగామ లో జమెతుష్ శబాబ్ కమిటీ (ముస్లిం సేవా సంఘం) ఎన్నికలు

### నూతన అధ్యక్షులు గా సాజిద్ పాషా ప్రధాన కార్యదర్శి గా మహమ్మద్ ఇస్లాముద్దీన్ (జానీ), కోశాధికారి గా మహమ్మద్ గౌస్ పాషా ఎన్నికల్లో విజయం



జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఆగస్టు 10మేజర్ న్యూస్):జనగామ జిల్లా కేంద్రానికి చెందిన జమెతుష్ శబాబ్ కమిటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి, జనగామ ముస్లిం మత గురువు అబ్దుల్ హాఫీజ్ క్వాస్మి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించగా కమిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఏజాజ్ ఉద్దీన్ మహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ ఫయాజ్, ఖాదర్ షరీఫ్, మహమ్మద్ షకీల్, మహమ్మద్ అన్వర్ లు పోలింగ్ ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు.ఈ ఎన్నికలలో స్థానిక జనగామ కేంద్రానికి చెందిన 924 మంది ముస్లిం ప్రజలు తమ ఓటు ను వినియోగించున్నారు,నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సాజిద్ పాషా మాట్లాడుతూ ముస్లిం ప్రజలు ఎంతో నమ్మకంతో తమ కార్యవర్గం ను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, తమ పదవి కాలంలో తాము అందిరిని కలుపుకొని సేవా కార్యక్రమాలు చెప్పడతామని అలాగే ఈద్గా అభివృద్ధి కు ప్రత్యేక ప్రణాళిక తో తమ కార్యవర్గం రూపొందించి ముందుకు తీసుకోపోతామని అందుకు ప్రజల సహకారం కూడా ఎల్లవేళలా తమకు ఉండాలని విజ్ఞప్తి చేసారు. పోలింగ్ లొ ఎలాంటి అవాంఛనియా సంఘటనలు తలెత్తకుండా జనగామ ఏసిపి చేతన్ నితిన్ ఐపీస్ అలాగే జనగామ సిఐ దామోదర్ రెడ్డి పర్యవేక్షణ లొ పోలీస్ సిబ్బంది తో బందోబస్త్ ఏర్పాటు చేసారు.

## వరంగల్ ఆత్మ గౌరవ పాదయాత్రను విజయవంతం చేయండి

### టీయూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య



వెంకటాపూర్(రామప్ప) ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య: ఆగస్టు 11న వరంగల్ లో జరుగు తెలంగాణా ఉద్యమకారుల ఆత్మగౌరవం, మరియు హక్కుల సాధన కోసం జరుగు శాంతియుత పాద యాత్రను విజయవంతం చేయాలని(టి యు ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు. గతంలో 2001 నుండి 2014 వరకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎన్నో కష్ట,నష్టాలకు ఓర్చుకొని ధర్నాలు, రాస్తారోకోలు, వంటా,వర్పులు, సకలజనుల సమ్మెలు, మానవహారాలు వంటి ఎన్నో కార్యక్రమాలను విజయవంతం చేసిన ఉద్యమకారులు ప్రస్తుతం నేడు మన ఆత్మగౌరవం, హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమంలో ఉద్యమకారులు అందరు మరోసారి ముఖ్యభూమిక పోషించాల్సిన అవసరం ఉన్నదని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన విధంగా 25000 రూపాయల పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, ఆర్టీసీ బస్సు , ట్రైన్ పాసులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకంలో 10% ఉద్యమకారులకు కేటాయించాలని కోరారు. (ఆగస్టు 11)న వరంగల్ లో హన్మకొండ వెయ్యి స్థంబాల గుడి నుండి ఉదయం 11 : 00 గం. లకు పాదయాత్ర ప్రారంభమై ఏకశిలా పార్కు వద్ద జయశంకర్ సారు విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాలకు సంబంధించిన ఉద్యమ కారులు అందరు తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరై పాద యాత్రను విజయవంతం చేయాలని కోరారు.



## గొర్రెకుంటలో ఘనంగా బోనాల పండుగ


గీసుగొండ ఆగస్ట్ 10 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని 15వ డివిజన్ గొర్రెకుంటలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలను నెత్తి పెట్టుకుని ర్యాలీగా అమ్మవారి ఆలయానికి వచ్చారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు బాగా పండాలని,సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మార్త భద్రయ్యకు నివాళులు



గీసుగొండ ఆగస్ట్ 10 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన హైదరాబాద్ నిమ్స్ లైజనింగ్ అధికారి డాక్టర్ మార్త రమేష్ తండ్రి ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా మార్తా భద్రయ్య దశ దిన కార్యక్రమంలో ఎం.పి బలరాం నాయక్,ఎంపి డీకే పాటిల్,ఆరూరి రమేష్,మండల శ్రీరాములు ,సాంబారి సమ్మారావు, వెంకన్న,సినీ డైరెక్టర్ సామల రమేష్,కెమరామెన్ భాస్కర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలు



వర్ధన్నపేట ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య: గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన సంఘటన అయినవోలు మండలం పంతిని గ్రామం సమీపంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిలో హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పంతిన్ని జాతీయ రహదారిపై బైక్ ని వెనకనుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో బైక్ పై వెళ్తున్న ధర్మసాగర్ మండలం క్యాతనపల్లి కి చెందిన అనిల్, సన్నీ, నవీన్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. రహదారితో ప్రయాణిస్తున్న కొందరు వ్యక్తులు 108కు సమాచారం అందించడంతో 108 సిబ్బంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

# విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం

**పేదల సంక్షేమాన్ని విస్మరించిన పాలకులు**

**అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




గీసుగొండ ఆగస్ట్ 10 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం మతం ప్రాంతం భాషల పేరుతో విద్వేషాలను సృష్టిస్తూ రాజకీయ లబ్ధి కోసం ప్రాకలాడుతున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.ఆదివారం వరంగల్ నగరంలోని మిడిల్ ఏరియా (24 25 26 27 28 29 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లు) పార్టీ కార్యకర్తల సమావేశం ఎల్లం బజార్ లోని పంచతన్ జూనియర్ కళాశాలలో కామ్రేడ్ ఎస్కే హైమద్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దారపు రమేష్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే విధంగా పాలన కొనసాగిస్తుందని ట్రంపు అడుగులకు మడుగులొత్తుతూ దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతుందని అయినా మన దేశ ప్రజలపై 50 శాతం దాకా ట్రంప్ పన్నులు విధించడం విడ్డూరంగా ఉందని,ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మతం ప్రాంతం భాష పేరుతో వైశ్యామ్యాలు రెచ్చగొట్టే విధానాలకు స్వస్తి పలకకపోతే ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. తెలంగాణలో 42% బి సి రిజర్వేషన్లకు వెంటనే పార్లమెంట్ ఆమోదం తెలపాలని లేకపోతే బీసీ వ్యతిరేక పార్టీగా బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అలాగే రాజకీయ లబ్ధి కోసం బీసీ రిజర్వేషన్లను ముందు పెట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని గతంలో బీసీలను గుర్తించకుండా అణచివేసిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో బీసీ జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను ఆమోదించి చిత్తశుద్ధి ప్రదర్శించాలని కోరారు. ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ నగరం ఎంతో వెనుకబడి ఉందని అందులో మిడిల్ ఏరియా అయినా రామన్నపేట ఎల్లం బజార్ మండి బజార్ చార్ బౌలి గిర్మాజీపేట లక్ష్మీపూర్ ఎల్బీనగర్ తదితర ఏరియాలని అభివృద్ధికి దూరంగా ఉన్నాయని ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆయా డివిజన్లోని కాలనీలా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి డెవలప్ చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.

**ఎంసిపిఐ(యు) మిడిల్ ఏరియా కన్వీనర్ గా మహబూబ్ పాష**

వరంగల్ నగరంలోని 24 25 26 27 28 29 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్స్ మిడిల్ ఏరియా ఎంసిపిఐ(యు) కన్వీనర్ గా కామ్రేడ్ మహమ్మద్ మహబూబ్ పాష ఏరియా కమిటీ సభ్యులుగా ఎస్కే హైమద్ కీర్తి శ్రీనివాస్ ఎస్.కె హాజీమ్ ఎండి అజ్మత్ ఎండి హైమత్ సయ్యద్ ఆదామ్ ఎండి ఫిరోజ్ ఎండి షేరు లతో కమిటీ ఎన్నికైనట్లు పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ ప్రకటించారు.ఆయా మున్సిపల్ డివిజన్స్ లలో సమస్యలపై సర్వే నిర్వహించి పరిష్కారానికి ప్రజా పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నగరం సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్,సుంచు జగదీశ్వర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్,ఎమ్మెల్యే రేవూరి లకు క్షీరాభిషేకం



గీసుకొండ ఆగస్టు 10 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని 15 డివిజన్ గొర్రెకుంటలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడికి సకాలంలో బిల్లు రావడంతో సీఎం కు, స్థానిక ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండేటి కొమరారెడ్డి,ల్యాదల్ల సుదర్శన్,రేణుక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు సిరికొండ పరామర్శ

టేకుమట్ల ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మండల కేంద్రంలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మారుతి ఫ్యాషన్ బట్టల షాపు ను ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఆదివారం పరిశీలించి యజమాని శ్రీనివాసు ను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన తుమ్మల సాగర్ చేయి ప్రమాదవశాత్తు విరగగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించీ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటరావుపల్లి(బి)గ్రామంలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు సదానందం, యువజన విభాగం మండల నాయకుడు తోట సాగర్, ఆకోజు వరదాచారి, ఓదెల రాజు, మాదారం కుమారస్వామి, గట్టు రవి లక్ష్మణ్ బొజ్జపల్లి తిరుపతి ప్రభాకర్ రావు ప్రభాకర్ సారయ్య చిట్యాల సారయ్య, సునీత వెంకన్న కిరణ్ అనిల్ పూర్ణ రంజిత్ మామిండ్ల ఎల్ల స్వామి, ఎండి కాజమీయ, అబ్బేంగుల రాజయ్య,నేరెళ్ల శ్రీనివాస్, నేరెళ్ల సునీల్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



టేకుమట్ల ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ సోదరుడు రామ్ కుమారస్వామి కూతురు పూజా వివాహము చింటూ వివాహ మహోత్సవానికి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రుద్రారపు రామచందర్ మాదిగ, నోముల శ్రీనివాస్ మాదిగ, గాజుల బిక్షపతి మాదిగ, ఎం ఎస్ పి భూపాలపల్లి మండల అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎం వై ఎస్ జిల్లా అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ, మొగుళ్ళపల్లి మండల ఇన్చార్జ్ రేణిగుంట్ల సంపత్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహఆవిష్కరణ విజయవంతం చేయాలి



**డోర్నకల్ ఆగస్టు10: మేజర్ న్యూస్ (సూర్య)**

ఈనెల ఆగష్టు16వతేదిన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలని గౌడ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గౌడ యువజన విభాగం గౌరవ సలహాదారులు గండి.వీరేందర్ గౌడ్,మండ.విక్రమ్ గౌడ్,పెద్ది.అనిల్ గౌడ్ గుదే.వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు డోర్నకల్ మండలం కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలు ఆవిష్కరించి డోర్నకల్ మండలం గౌడ యువజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డోర్నకల్ మండల అధ్యక్షులుగా కాడెం ప్రశాంత్,ప్రధానకార్యదర్శిగా బోయినపల్లి.ఉపేందర్ గౌరవ సలహాదారులుగా బంధం.రవి ఉపాధ్యక్షులుగా మామిళ్ళ.సాయి మేకపోతుల.భాస్కర్ కోశాధికారిగా కాడెం ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నలమాస.సాయి గౌడ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బండి.దీపక్ గౌడ్, జిల్లా నాయకులు గండు.కార్తీక్ గౌడ్ మండల ముఖ్య నాయకులు బోయినపల్లి.కృష్ణ,చీరంజీవి,గౌడ సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 12వ వార్డులో క్రీడా వేడుకలు




**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి. ఆగస్టు 10):-**

జనగామ పట్టణంలో.12వార్డ్ మాజీ కౌన్సిలర్ గుఱ్ఱం భూలక్ష్మి నాగరాజు 2008 సంవత్సరం నుండి గత 16 సంవత్సరాలుగా మన కాలనీ యువకులకు స్వాతంత్ర్య మరియు గణతంత్ర దినోత్సవాల వేడుకలకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు అదే విధంగా ఈ సంవత్సరం కూడా వారి ఆధ్వర్యంలో మన వీవర్స్ కాలనీ 11,12 వార్డుల యువకులకు రాబోయే 15%ష్ర% ఆగస్ట్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఈ రోజు కూడా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాలనీలోని టిఆర్ఎస్.పార్టీ 11,12 వార్డ్ అధ్యక్షులు చిదురాల గణేష్ ఎనగందుల క్రిష్ణ యూత్ అధ్యక్షులు గుఱ్ఱం ఉపేందర్ మరియు సీనియర్ నాయకులు చిదురాల వెంకటయ్య బేతి వెంకటేష్,కాముని వేణు.కుడికాల సత్యనారాయణ. ఎనగందుల యాదగిరి.కాముని నర్సింహులు. కొండ మల్లికార్జున్. కాముని మహేందర్.ఎనగందుల ప్రభాకర్.బొల్లం ఉదయ్.బిట్ల అరుణ్.గార్ధస్ చంద్రశేఖర్. బిట్ల శంకర్. మంగలపెల్లి శ్రీకాంత్.మాచర్ల శ్రీకాంత్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది,

## మద్యానికి బానిసై ఆత్మహత్యాయత్నం చికిత్స పొందుతూ మృతి

**కేసముద్రం,ఆగస్టు 10:**

మద్యానికి బానిసైన ఓ వ్యక్తి క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఆదివారం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. తాల్లపూసపల్లి గ్రామానికి చెందిన వలసాని మురళి (39) గత కొంతకాలంగా మద్యానికి బానిసై తన భార్య రేణుకతో గొడవ పడుతూ చనిపోతాను అని బెదిరించే వాడు.ఈ క్రమంలో ఆగస్టు 9వ, తేదీన మురళి అక్క వచ్చి రాఖీ కట్టిన అనంతరం భార్య రేణుక తన సోదరులకు రాఖీ కట్టేందుకు తల్లి గారి ఇంటికి వెళ్లింది.ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న మురళి మద్యం సేవించి మద్యం మత్తులో గ్రామ శివారు లోని చెరువు కట్ట వద్ద ఉన్న మల్లన్న గుడి సమీపంలో గడ్డి మందు తాగి పడిపోగా కాలేరు వెంకన్న అనే వ్యక్తి చూసి మురళి అన్న యాకన్నకు ఫోన్ చేసి విషయాన్ని తెలిపారు. వెంటనే మురళిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం మహబూబా బాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతున్న మురళి శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. మృతుని అన్న యాకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

# ఘనంగా బోనాల పండుగ

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు దంపతులు



**కేసముద్రం,ఆగస్టు 10:**

శ్రావణ మాస బోనాలలో భాగంగా కేసముద్రం మండలం వెంకటగిరి గ్రామంలో బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాల పండుగ మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు, శోభమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా బద్ది పోచమ్మ తల్లికి గ్రామంలోని మహిళలు, పెద్దలు,చిన్నలు బోనాలు, యాటలతో తరలి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి గొర్రె పోతులను బలి ఇచ్చి భక్తి శ్రద్దలతో కొలిచారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మర్రి నారాయణరావు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు వుండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశర్యాలతో తులా తుగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి వెంకట్రావు, పల్లెర్ల ప్రమీల, దుండి మధుకర్, చోళ్ళేటి సత్యనా రాయణ, డీలర్ వేంకటాద్రి, కంచ గౌరయ్య, మంగ యాకయ్య, మాజీ సర్పంచ్ గాండ్ల వెంకన్న, గ్రామ పెద్దలు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**మరిపెడ,ఆగస్టు 10,మేజర్ న్యూస్(సూర్య):**

సిపిఐ రాష్ట్ర నాలుగో మహాసభ పోస్టరు ఆవిష్కరించిన మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షాపూర్ నగర్ కుతుహులాపూర్ మండల్ గాజులరామారం మహారాజా గార్డెన్ లో జరగనున్న ఈ సభకు విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలను ఆయన పిలుపునిచ్చారు.నాలుగు రోజులుగా జరిగే మహాసభలలో ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాల కార్యక్రమాలను నిర్ణయిస్తారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలను మతతత్వ పార్టీలు రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించడానికి అనుసరించి విధానాలను ఈ సభలో చర్చిస్తారన్నారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర నాయకులు పాల్గొని సిపిఐ పార్టీ భవిష్యత్తు కార్యచరణ నూతన రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ నాయకులు నరసయ్య,బాలు,హుస్సేన్, రవికుమార్,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులకు 'చేయూత'నివ్వాలి


**పెద్దవంగర, ఆగస్టు 10, (సూర్య న్యూస్)**


వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు చేయూత పెన్షన్లను వెంటనే అందించాలని జనగాం జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ అన్నారు. ఆదివారం మండలంలోని గ్రామాలలో ఉన్నటువంటి వికలాంగులతో సమావేశమైన ఎంఎస్పి నాయకులు జనగాం జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేయూత పథకం ద్వారా వికలాంగులకు 6వేలు, వృద్ధులకు 4వేలు పెన్షన్లను ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు నిమ్మకు నీరెత్తనట్లుగా ఉన్నదని, ఇప్పటికైనా వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్త పెన్షన్లు పెంచి ఇవ్వాలని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలనే లక్ష్యంతో పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ గత నెల రోజులుగా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో పర్యటిస్తున్నారని దానిలో భాగంగా ఈనెల12 వ తారీఖున మన పాలకుర్తి నియోజకవర్గానికి రానున్నారని, ప్రతి ఒక్కరూ ఈ మండలంలో ఉన్నటువంటి వితంతువులు, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని, పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. సెప్టెంబర్ 3న కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవడం కోసం చలో హైదరాబాద్ వికలాంగుల మహాగర్జన పేరుతో లక్షలాది మందితో సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో పెన్షన్ దారులను చైతన్య పరచడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ యొక్క పాలకుర్తి సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొత్తపల్లి మధు మాదిగ, తది తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో జనగాం తపన కవితా

# సంకలనం ఆవిష్కరణ




**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు10 మేజర్ న్యూస్):-**
సామాజిక స్పృహను కవనంగా మలిచిన సాహితీ సేద్యంలో విరబూసిన పరిమళం "జనగాం తపన" కవితా సంకలనం. హైకోర్టు న్యాయవాది, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య సంపాదకత్వంలో వెలువడనున్నది. పోరుగడ్డ జనగామ జిల్లాకు చెందిన 71 మంది సీనియర్, జూనియర్,వర్ధమాన కవులు, కవయిత్రుల కలాల నుండి జాలువారిన 100 కవిత,పాటలు 205 పేజీల్లో ముద్రించబడింది. సంకలనంలోని సాహిత్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ప్రముఖులు ఆచార్య మసన చెన్నప్ప, జస్టిస్ చంద్రకుమార్,డాక్టర్ బాణాల శ్రీనివాసరావు, డాక్టర్ తూర్పు మల్లారెడ్డి, జూలూరు గౌరిశంకర్, డాక్టర్ పి.పుల్లయ్య, డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య,కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి వారి వారి అభిప్రాయాలు, అభినందనలు అందించారు. ఆకర్షణీయమైన ముఖచిత్రం వేసి హైద్రాబాద్ శ్రీ అరబిందో మదర్ ఆరా పబ్లికేషన్స్ ప్రచురించింది.జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక సారథ్యంలో జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సామనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, చిలుమోజు సాయికిరణ్,కొట్టె శ్రీలత సహా సంపాదకత్వంలో జనగాం తపన అక్షరం ఆయుధంగా మారి పుస్తకంగా రూపుదిద్దుకుంది. కవి డాక్టర్ వేముల సదానందం అక్షర దోషాలను సరిచేయడంలో కీలకపాత్ర పోషించారు. హైదరాబాద్ లో ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. రాజధాని ఉద్యమాల అడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం అడ్డగా ఆవిష్కరణ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. ఆవిష్కరణ అనంతరం జనగామ జిల్లా కేంద్రంలో "జనగాం తపన" సంకలనం పరిచయసభ ఘనంగా నిర్వహించి కవులను సత్కరించడానికి ఐక్యవేదిక సిద్ధమౌతుంది. జనగామ జిల్లా కేంద్రంలోని గణేష్ వాడలో కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో ఉగాది సందర్భంగా జరిగిన కవి,గాయక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య వేదికపై జనగామ కవుల సాహిత్య సువాసనలను సృజనను పసిగట్టి తపన పేరుతో పుస్తకం ప్రచురిస్తానని ప్రజల సమక్షంలో ఇచ్చిన హామిని నిలుపుకోవడం పట్ల స్థానిక కవులు హర్షం వ్యక్తం చేశారు. జనగాం తపన సాహితీలోకంలో ఒక మైలురాయిగా మారనుంది.వ్యాసకర్త.జి.కృష్ణ జి.వై.గిరి పౌండేషన్

## ఘనంగా బోనాల పండుగ



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు 10, మేజర్ న్యూస్ ,**
జనగామ పట్టణంలో ఆదివారం బోనాల పండుగ కన్నుల పండుగ జరిగింది. బోనాల పండుగను పురస్కరించుకొని ప్రతి గడప నుంచి ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకువచ్చిన మహిళలు అమ్మవారి దేవాలయంలో బోనం సమర్పించారు. జనగామ మధ్యలో ఉన్న బొడ్రాయి తల్లి దేవాలయంలో మొదలై పోచమ్మ తల్లి మహంకాళి దేవాలయం, అమ్మ బావి ఉప్పలమ్మ తల్లి దేవాలయం, భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించారు. జనగామ ప్రజలందరినీ పిల్లాపాపను చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ బోనాలు అమ్మవారికి సమర్పించారు

## దేవాలయానికి రంగులు వేయించిన బూరుగు ప్రవీణ్

**దేవరుప్పుల ఆగస్టు 10 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బూరుగు ప్రవీణ్ తమ సొంత ఊరిపై మమకారంతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని ముందస్తుగా గ్రామదేవత ముత్యాలమ్మ గుడికి రంగులు వేయించి దేవత మూర్తుల చిత్రపటాలను ఆర్టిస్టుతో వేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు బూరుగు ప్రవీణ్ ను అభినందించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదారి అంజయ్య యాదవ్ బట్ట యాదగిరి బట్ట బలరాములు బట్ట కొండయ్య బట్ట సైదులు బట్ట పరశురాములు వంగాల మల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి ఘనంగా

# బోనాల సమర్పణ

**జనగామ టౌన్ ఆగస్టు 10 మేజర్ న్యూస్ సూర్య**
జనగామ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు స్థానిక గౌడ వాడ లోని శ్రీ మహంకాళి ఉజ్జయిని మాతకు డప్పు సప్పుల్లు మేళతాళాలు శివశక్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించి మెక్కులు చెల్లించుకున్నారు... ఈసందర్భంగా జనగామ పట్టణ గౌడ కుల పెద్ద పాముకుంట్ల మధుకర్ మాట్లాడుతూ గత 80 సంవత్సరాలుగా మాతతాలు తండ్రుల నుండి మహంకాళి మాతకు గౌడ కులస్తులు శ్రావణమాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షల్లో ఉండి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లిస్తారని కోరుకున్న కోరికలు తీర్చే చల్లని తల్లి మహంకాళి మాత అని అన్నారు.మహంకాళి మాత దేవాలయానికి ఎంతో చరిత్ర ఉన్నదని తెలిపారు.ఇటీవల కాలంలో గుడిని పునర్నిర్మాణం చేసి అమ్మవారి ప్రాణ ప్రతిష్ట నిర్వహించిన తర్వాత రోజువారిగా భక్తులు పెరిగారని ఎంతోమంది భక్తులు వచ్చి వారి యొక్క కోరికలు అమ్మవారి ముందు వెళ్లబుచ్చుకుంటారని వారి కోరికల్ని తీర్చే కొంగు బంగారం మాంకాళి మాత అని అమ్మవారి మహిమాణిత్యాన్ని తెలియజేశారు. అమ్మవారి చల్లని చూపుతో రాబోవు కాలంలో గౌడ కులస్తులు అలాగే పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలు యువతి యువకులు పిల్లాపాపలు పాల్గొన్నారు.అలాగే పోచమ్మ తల్లికి కూడా గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో దూలం సత్తయ్య రంగు వీరస్వామి పాముకుంట్ల మధుకర్ పాముకుంట్ల కృష్ణమూర్తి బూడిద గోపి ఆలేటి నరేందర్ పాముకుంట్ల సుధాకర్ రంగు బిక్షపతి బూడిద నరసయ్య సురుగు మధు పాముకుంట్ల సుధాకర్ పాము కుంట్ల రమణ బూడిద చంద్రశేఖర్ కసాబు శ్రీనివాస్ బూడిద సత్యనారాయణ పాము కుంట్ల మధు (పదమటి)బండపల్లి సోమేశ్వర్ పాముకుంట్ల సురేష్ బూడిద రాజేశ్వర్ చీకట్ల నవీన్ రంగు లక్ష్మణ్ శ్యామ్ పాముకుంట్ల జగదీష్ రంగు శ్రీధర్ రంగు ప్రవీణ్ బత్తిని నరసింహులు చీకట్ల శ్రీధర్ కసాబు రమేష్ బూడిద ప్రశాంత్ సురుగు సతీష్ దూలం మహేష్ పాముకుంట్ల సందీప్ బూడిద రాజు బూడిద సంపత్ పాముకుంట్ల మణిదీప్ దేవాలయ కమిటీ మెంబర్ మెతుకు తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



## కళాకారులకు టీ షర్ట్స్,కనక డప్పులు పంపిణీ..




**కేసముద్రం,ఆగస్టు 10:**
కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి చేతుల మీదుగా ఆదివారం డప్పు కళాకారులకు టీ షర్ట్స్, కనకడప్పులు పంపిణీ చేశారు.

## బోధ వ్యాది పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి



### ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల అగష్టు 10 మేజర్ న్యూస్ ( సూర్య )**
దోమల ద్వారా సోకే అంటు వ్యాధుల పట్ల ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రం లో ప్రభుత్వ వైద్య శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతియ భోధ వ్యాధి (ఫైలేరియా) నివారణ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధి గా ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది స్వయంగా పర్యటించి ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చే వ్యాధి పట్ల కల్పించే అవగాహన సమా వేశాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో ఉండాలని ప్రతి ఇంటి ఆవరణలో నిల్వ నీరు లేకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని పలు సూచనలు చేశారు.దోమల ద్వారా సోకే అంటువ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ వైద్య సిబ్బంది అందించే టాబ్లెట్స్ వేసుకోవాలని ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఎమ్మెల్యే స్వయంగా టాబ్లెట్స్ వేసుకున్నారు.అనంతరం గార్ల ప్రభుత్వ ఆసుపత్రి లో అదనపు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల నేతలు ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని వసతులతో పాటు సరిపడా వైద్య సిబ్బంది ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు సొసైటి చైర్మెన్ వడ్లముడి దుర్గా ప్రసాద్ డిఎంహెచ్వో రవి రాథోడ్ డిప్యూటి డిఎంహెచ్వో ప్రమిల డిసిహెచ్స్ చింత రమేష్ డిపివో హరిప్రసాద్ ఎంపిడివో మంగమ్మ సూపరిండెంట్ శ్రీధర్ గౌడ్ యండిఎ ప్రొగ్రామ్ ఆఫిసర్ సూధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు,మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ భుక్యా నాగేశ్వరావు,మాజీ జెడ్పిటిసి జాన్సి,మాజీ ఎంపిపి వెంకటలాల్ వైద్యసిబ్బంది తదితరులు పాల్గోన్నారు



## కల్యాణం బోనాల సందడి



**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఆగస్టు10):-**
జనగామ జిల్లా అంబేద్కర్ నగర్ 14వ వార్డు టిఎన్జిఓ కాలనీలోని పోచమ్మ తల్లి దేవాలయంలో ఆగస్టు 10న పండుగ వాతావరణం నెలకొంది. రాజు నరసయ్య దంపతులు, విజయ్ పాల్ రెడ్డి దంపతులు, దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ దంపతులు కల్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు.దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి బాటలో నడుస్తూ మరియు ఎమ్మెల్యే స్ఫూర్తి తో ఇలాంటి సేవలు మరి ఎన్నో ముందు ఉన్న రోజులలో చేస్తాను అన్నారు.ఈ ప్రత్యేక రోజు సందర్భంగా జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ తరఫున దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ రూ.10,116 చెక్కును ఆలయానికి విరాళంగా అందించారు.14వ వార్డు ప్రజలందరూ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, అమ్మవారి దర్శనం తీసుకొని, ఆశీర్వాదాలు పొందారు. ఆనందం, భక్తి, సంబరాలతో ఆలయం కిక్కిరిసింది.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆహ్వానం...

**మహబూబాబాద్ ఆగస్టు 10 మెజర్ న్యూస్ (సూర్య)**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 16 న జరగనున్న సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహప్రతిష్టాపన కార్యక్రమనికి రావలసిందిగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు కు ఆహ్వాన పత్రాన్ని అందచెసి కార్యక్రమానికి ఆహ్వానించిన విగ్రహ ప్రతిష్టాపన కమిటీ. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్, ప్రధానకార్యదర్శి ముత్యం వెంకన్నగౌడ్, కోశాధికారి బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, కమిటీ బాధ్యులు, గౌడసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గిడుగు స్మారక జాతీయ పురస్కారాన్ని

# అందుకున్న మండల వాసి

**భీమదేవరపల్లి, ఆగస్టు 10(మేజర్ న్యూస్ సూర్య):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామానికి చెందిన నల్లగొండ సురేష్ గిడుగు రామ్మూర్తి స్మారక జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు భాషా దినోత్సవం జాతీయ శతాధిక కవి సమ్మేళనాన్ని పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సీఈవో డా. ఉలవలపూడి వెంకటరత్నం, జాతీయ కమిటీ ప్రోగ్రాం డైరెక్టర్ డా. ధనాశి ఉషారాణి, భవాని సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ చేతుల మీదుగా సురేష్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. సురేష్ నవయుగ శతకం, దశ ధీరులు, కావ్య ఖండిక తో పాటు అనేక పద్యాలు, రచనలు రచించారు. పద్య కవిత్వ కార్యశాల సమూహం ద్వారా పద్య రచన చేస్తున్న వారికి సురేష్ సలహాలు సూచనలు అందిస్తున్నారు. ఈయన ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా కొప్పూరు గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు సురేష్ ను అభినందించారు.



## రైతుబీమాకు దరఖాస్తు చేసుకోండి : ఏవో పద్మ

**భీమదేవరపల్లి, ఆగస్టు 10(మేజర్ న్యూస్ సూర్య):**



భీమదేవరపల్లి మండలంలో కొత్తగా పట్టాదారులైన రైతులు ఈనెల 13వ తేదీలోగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి పద్మ ఆదివారం ఒక ప్రకటనలో కోరింది. జూన్ 5వ తేదీ వరకు పట్టా పాస్ బుక్ వచ్చిన, అంతకు ముందు బీమా చేసుకోని రైతులు అప్లై చేసుకోవాలని సూచించింది. కొత్త రైతులు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, లేదా తహసీల్దార్ డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పేపర్, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డులతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14 తేదీల మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే బీమాకు అర్హులని తెలిపారు. ఆధార్ కార్డులో 18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరింది.

# ఆత్మకూరు రాయకుంట చెరువు మత్తడి, కట్ట మరమ్మతు చేయాలి



**ఆత్మకూరు ఆగస్టు 10, మేజర్ న్యూస్ (సూర్య):** మత్తడి నిర్మించి చెరువు కట్ట నిర్మాణం పెంచినచో ఆత్మకూరులో వాడేసిన డ్రైనేజ్ వాటర్ తో సునాయాసంగా చెరువు నిండుతుంది హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి మత్తడిని పునర్నిర్మించి చెరువు నిండుగా నీరు ఉండేలా కట్ట నిర్మాణం చేయాలి రైతు బిడ్డ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని చెరువుకు మత్తడి నిర్మించి చెరువు నిండుగా సాగునీరు ఉండే లాగున కట్ట నిర్మించాలి.చెరువులో నీరు లేనిచో 200 ఎకరాలు వరి పొలాలు ఎడారి గా మారుతున్నాయి.ఆత్మకూరు గ్రామ ప్రజలందరూ వాడేసిన డ్రైనేజీ వాటరు ను సాగునీరుగా మార్చి వరి పొలాలకు ప్రతినిత్యం అందించేదే రాయకుంట చెరువు ఈ చెరువులో మత్స్యకారులు మావులు పెట్టుచూ చాపలు పట్టేవారు.రజక సోదర సోదరీలు చాకిరేవు కుండలు పాతుకొని ప్రతినిత్యం బట్టలు ఉతికేవారు రాయకుండా చెరువు వలన ఆత్మకూరు గ్రామ ప్రజలకు తమ దైనందిన జీవితంలో నిత్యం జీవాధారగా ఉన్నది. గత 15 సంవత్సరాల వరదాక బొడ్డెమ్మలు బతుకమ్మలు వినాయకులు నిమజ్జనానికి పెట్టింది పేరు ఈ రాయకుంట చెరువు

గ్రామాభివృద్ధికి మూలాధారం అయిన చెరువులు ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయి. మత్తడి చెక్కిపోయి చెరువు కట్టలు బలహీనమవడం వల్ల నీటి నిల్వ గణనీయంగా తగ్గిపోతోంది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకున్న కొందరు చెరువు ప్రాంతాన్ని కబ్జాకు గురిచేస్తున్నారు.చెరువులో నీరు నిలవకపోవడమే కాకుండా, చెరువు పరిధి ప్రైవేట్ ఆస్తుల్లా మారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కొందరు నిర్మాణాలు వేసే ప్రయత్నంలో ఉన్నారు. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలకు తీవ్ర నష్టం కలిగించగలదు.కట్టల మరమ్మతులు మత్తడి పునరుద్ధరణ తక్షణమే చేపట్టినట్లయితే, చెరువు పూర్వ వైభవం పునరుద్ధరించబడుతుంది. అలాగే, చెరువు కబ్జాలకు తావు ఉండదు.మత్తడి మరమ్మతు పనులు తక్షణమే చేపట్టాలి. చెరువు మత్తడీ కట్టా పునరుద్ధరించాలి.చెరువు పరిధిని స్పష్టంగా గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలి.చెరువు ప్రాంతంలో జరుగుతున్న అక్రమ కబ్జాలను తొలగించాలి.పాలకులు, అధికారులు దీనిపై చర్యలు తీసుకుని చెరువును రక్షించాలి.ప్రజల భాగస్వామ్యం, అధికారుల స్పందన ఉంటేనే చెరువులు పునరుత్తేజితమవుతాయి.

## విద్య ఉద్యోగ , రాజకీయ రంగాలలో

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె .లింగయ్య

**ఐనవోలు, ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈనెల 24న పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్స్ బిల్లును ఆమోదించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బీసీలకు 42లి శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విగ్రహం దగ్గర రాస్తారో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై కే.లింగయ్య మాట్లాడుతూ తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీ కుల గణన జరిపి బీసీ సామాజిక వర్గాలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. మార్చ్ 17 న అన్ని పార్టీల మద్దతుతో బిల్లు ఆమోదించిన ప్రభుత్వం, మార్చి 22న గవర్నర్ కు పంపగా గవర్నర్ మార్చి 30న రాష్ట్రపతికి పంపారు రాష్ట్రపతి వద్ద ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న ఈ బిల్లు, అలాగే 50 శాతం రిజర్వేషన్ మించకూడదని చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ఆమోదించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ కూడా గవర్నర్ కేంద్రానికి పంపించారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన బిజెపి పార్టీ, రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ అయిన బండి సంజయ్ ని మార్చారని తెలిపారు. ఎన్నికల అయినంక బీజేఎల్పీ నేతను కూడా అగ్రవర్ణాలకు ఇచ్చిందని , నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా అగ్రవర్ణ అభ్యర్థికి కట్టబెట్టిందని తెలిపారు. దీనిని బట్టి చూస్తే బిజెపికి బీసీల పట్ల ఉన్న దృక్పథం అర్థమవుతుందని, ఈ విషయాలను గమనించకుండా బిజేపి బీసీలకు న్యాయం చేస్తుందని నమ్మడం భ్రమ మాత్రమేనని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అధికారంలో సాధనకు, ఉన్నప్పుడు బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించి నేడు బీసీ రిజర్వేషన్ల కోసం మాట్లాడడం అంటే మరోసారి బీసీలను మోసం చేయడమేనని, బిజెపి, బి ఆర్ఎస్ పార్టీల మోసపూరితమైన వైఖరులను అన్ని వర్గాల ప్రజలు, గమనించాలని అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి, గబ్బెట రామ్ కుమార్, వరికాల్ గోపాల్, చిన్నమహేందర్, కుమారస్వామి, లెంకల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

.



## నూతన కమిటీ ఎంపిక

**ఆత్మకూరు ఆగస్టు 10, మేజర్ న్యూస్ (సూర్య):**



ఆదివారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలోని లక్ష్మీ చార్ల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పాలక వర్గ కమిటీని ఈరోజు ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ అర్షం బిక్షపతి, వైస్ ప్రెసిడెంట్ అర్షం లక్ష్మి నారాయణ, కోశాధికారి సిరిమిళ్ళ రాజేందర్, ప్రధాన కార్యదర్శి కోడెపాక రాజు, కార్యదర్శి బండి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మానగాని నాగరాజు, కేటీకే ప్రతాప్, ఉప్పర రమేష్, మునుకుంట్ల సంపత్,అర్షం మొగిలి, గౌరవ అధ్యక్షులు ఉడుత శ్రీనివాస్ ,నద్దునూరి రఘు ,నర్రా రాజు ,నీలం రాజు, ఉడుత తిరుపతి

## గ్రామ దేవతలు చల్లంగా చూడాలి

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



**హనుమకొండ టౌన్, ఆగస్టు 10, మేజర్ న్యూస్ సూర్య,** వడ్డేపల్లి చెరువు కట్ట మైసమ్మ తల్లి పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యాక్రమాల్లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూల మాల వేసి, బోనం పెట్టి మొక్కులు చెల్లించారు. తెలంగాణలోని ప్రతీ గ్రామ గ్రామాన దేవతలుంటారని, వారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని ప్రార్థించారు. ప్రజలందరూ పవిత్ర పండుగను ఆనందంతో, ఐక్యంగా జరుపుకోవాలని కోరుకున్నారు.



## ఈనెల 13లోపు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 10, మేజర్ న్యూస్,**

తమ కొత్త పట్టా పాస్‌బుక్‌లతో ఈనెల 13లోపు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి, జూన్ 5 వరకు కొత్త పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతుబీమా పథకం-2025 పాలసీలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏఈవోలు రైతుబీమా వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపడతారని అధికారులు పేర్కొన్నారు.